# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 14 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8


## గోరంట్ల మాధవ్ ఎఫెక్ట్ : 11 మంది పోలీసులు సస్పెండ్

- గోరంట్ల మాధవ్ అరెస్ట్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిపై వేటు
- పోలీసుల నిర్లక్ష్యంపై విచారణ చేసి నివేదిక సమర్పించిన డీఎస్పీ
- చర్యలు చేపట్టిన గుంటూరు రేంజ్ ఐజీ

మిగతా 2లో

**అనంతపురం ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి :** వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 11 మంది గుంటూరు పోలీసులపై ఆ శాఖ ఉన్నతాధికారులు

## 16న గుడిబండలో ఉచిత కంటి గుండె ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం




మిగతా 2లో

చిన్నపిల్లలు పురిటి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దినకర్

## దేవుడితో కూడా మీ రాజకీయాలు చేస్తారా

- గోవుల మృతిపై కరుణాకర్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సునీత
- 12మంది లబ్ధిదారులకు 4లక్షల 63వేల సాయం



**అనంతపురం ఏప్రిల్ 13 మనంన్యూస్ :** వైసీపీ నాయకులు కుల, మత, శవ రాజకీయాలే కాకుండా దేవుడితో కూడా రాజకీయాలు చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలోపలువురికిసీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీచేశారు. కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 12మంది లబ్ధిదారులకు 4లక్షల 63 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లబ్ధిదారులుఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల కోసం అనునిత్యంకృషిచేస్తుంటే..వైసీపీ నాయకులు తమ స్వార్థం కోసం అన్నింటా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీటీడీ ఎస్వీ గోశాలలో వందకు పైగా గోవులు మృతి చెందాయని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో

మిగతా 2లో

## శ్రీ చిక్కణ్ణేశ్వర రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ



- ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం
- భవిష్యత్‌లో భక్తులకు మరింత సౌకర్యాలు కల్పిస్తాం
- దశాబ్దాల కాలం నుండి భక్తులు,ప్రజలు, ప్రేమాభిమనలను పొందుతున్న మహనీయుడు
- రథోత్సవ వేడుకల్లో విప్ కాలవ

**కణేకల్ ఏప్రిల్ 13 మనంన్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన ఎంతో ప్రసిద్ధి గాంచిన ఆలయం శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామి రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం జరిగిన రథోత్సవ వేడుకలకు ముఖ్య అథితిగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ మేరకు ఆయనకు ఆలయ కమిటీ, మండల టీడీపీ నాయకులు డోలు భాజాలతో ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో కమిటీ, మండల టీడీపీ నాయకులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, రథోత్సవ వేడుకలలో భాగంగా రథానికి పూజలు చేయించి భక్తులతో కలిసి రథాన్ని

మిగతా 2లో



## గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చి నుండి జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ విజయ్ కుమార్ బహిష్కరణ



**అనంతపురం ఏప్రిల్ 13 మనం న్యూస్ :** అనంతపురం నగరంలోని గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చ్ నందు ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ పెద్దగా ఉన్నటువంటి జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ విజయ్ కుమార్ అనేక అక్రమాలకు పాల్పడడంతో ఇద్దరినీ బహిష్కరిస్తున్నట్లు స్థానిక సంఘ కాపరి టిపి వరప్రసాద్ రెడ్డి, సంఘ పెద్దలు ఆదినారాయణ, ఆసాఫ్ హేరాల్డ్, దేవవరం, సంఘ సభ్యులు కాంతి ఐజక్ అరోరా,రూబేన్, కాంతి జాన్ వెస్లీ, ప్రసాద్ మరియు సంఘ సభ్యులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. సహోదరుడు జిహెచ్ ఫిలిప్ నిరంకుశ ధోరణిలో తోటి సంఘ పెద్దలను పక్కనపెట్టి తన ఇష్టం వచ్చినట్లు చర్చి యొక్క డబ్బులను పక్కదోవ పట్టించి లెక్కలు చూపకుండా చర్చి డబ్బులు వాడుకున్నట్లు స్థానిక సంఘ పెద్దలు తెలియజేశారు. గాస్పల్ హాల్ అసెంబ్లీ స్థాపింపబడినప్పటి నుండి కోర్ట్ రోడ్లో నందు గల ఆంధ్ర బ్యాంకు లో బ్యాంకు ఖాతాను ప్రారంభించారు అయితే జిహెచ్ ఫిలిప్ ఆంధ్రా బ్యాంకు లో గల చర్చి బ్యాంకు ఖాతాను తన ఇంటి దగ్గరలో జేఎన్టీయూ వద్ద ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు మార్చుకోవడం జరిగింది. తర్వాత సంఘ పెద్దలు అందరూ ఆ బ్యాంకు ఖాతాను చర్చి దగ్గరలో ఉన్న ఆంధ్ర బ్యాంకు లోకి తిరిగి మార్చవలసిందిగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారిని కోరడం జరిగింది అయితే జెఎన్టియు వద్ద గల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో జిహెచ్ ఫిలిప్ కొత్త బ్యాంకు ఖాతాను ప్రారంభించి పాత బ్యాంకు ఖాతాలోని నగదును కొత్తగా ప్రారంభించిన బ్యాంకు ఖాతాలో దాదాపు 40 లక్షలు ఫిక్స్ డిపాజిట్స్ చేసుకున్నారు, తిరిగి చర్చి వారందరూ ఈ డిపాజిట్లు విషయం తెలుసుకుని కోర్టు రోడ్డులోగల ఆంధ్ర బ్యాంకుకు ఆ నగదును ట్రాన్స్ఫర్ చేయాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారికి లేక ఇవ్వడం జరిగింది. అయితే ఇంతవరకు ఆ నగదును ఆంధ్ర బ్యాంకులో ట్రాన్స్ఫర్ కాకుండా జిహెచ్ ఫిలిప్ ఆ బ్యాంక్ మేనేజర్ తో కుమ్మక్కై నగదు ట్రాన్స్ఫర్ కాకుండా ఆపారు అంతేకాకుండా సంఘ పెద్దలకు నగదు వివరాలను తెలుపకుండా తన ఇష్టానుసారం చర్చి యొక్క మీటింగ్స్ హాజరు కాకుండా బ్యాంకు లావాదేవీలు చర్చికి తెలుపకుండా ప్రవర్తిస్తున్న కారణంగా సంఘ పెద్దలందరూ గట్టిగా

మిగతా 2లో

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

### అనంతలో కదం తొక్కిన ముస్లింలు, ప్రజా సంఘాలు..భారీ ర్యాలీ



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని పూర్తిగా ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అనంతపురం నగరంలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలు కదం తొక్కారు.భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు టవర్ క్లాక్ మీదుగా జన సందోహం మధ్య ఈ ర్యాలీ కొనసాగింది.

**అనంతపురం. ఏప్రిల్ 13 మనంన్యూస్ ప్రతినిధి :** ఈ సందర్భంగా ముక్తకంఠంతో ప్రజలు, ముస్లింలు, మానవతావాదులు, ప్రజాస్వామ్య వాదులు, రాజ్యాంగ పరిరక్షకులు తదితరులు నినాదాలు చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టాన్ని వెంటనే

మిగతా 2లో



## దేవుడితో కూడా మీ రాజకీయాలు చేస్తారా

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలని.. అసలు ఆయనకు ఈసమాచారం ఎవరిచ్చారో చెప్పాలన్నారు. మొదటి నుంచి టీటీడీ విషయంలో వైసీపీ రాజకీయాలు చేయడం.. అక్కడ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరిస్తోందన్నారు. మొన్నటికి మొన్న లడ్డూ కల్తీ గురించి వైసీపీ నాయకులు ఆడిన డ్రామాలు అందరికీ తెలిశాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో సౌకర్యాలు, లడ్డూ, దర్శనాలు వంటి వాటిపై భక్తులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎక్కడ ముఖ్యమంత్రికి మంచి పేరు వస్తుందోనన్న భయంతో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. మాలాంటి కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. గోశాలలో వంద ఆవులు చనిపోలేదని నిరూపించేందుకు అక్కడ టీటీడీ సిద్ధంగా ఉందని.. మరి కరుణాకర్ రెడ్డి దీనికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకుని.. ఆ వెంకటేశ్వరస్వామి శరణు కోరాలని.. లేకపోతే ఆ దేవుడే మీకు తగిన శిక్ష వేస్తాడని పరిటాల సునీత అన్నారు.

## గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చి నుండి జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ విజయ్ కుమార్ బహిష్కరణ

అడ గడంతో తను చర్చికి రాకుండా వేరే చర్చ్ ప్రారంభించి గాస్పల్ హాల్ అసెంబ్లీకుచెందిన నగదును తను తీసుకొని వెళ్ళిపోయారు, ఆర్థిక సంవత్సరం కూడా పూర్తి కావడంతో నేడు సంఘ పెద్దలందరూ జిహెచ్ ఫిలిప్ ను బహిష్కరిస్తున్నట్లు ఈ విలేకరుల సమావేశంలో ప్రకటించారు అంతేకాకుండా జిహెచ్ ఫిలిప్ గాస్పల్ అసెంబ్లీ పేరుతో తన ఇంటి అడ్రస్ పెట్టుకొని సొసైటీ స్థాపించారు చర్చి అడ్రస్ కాకుండా తన ఇంటి అడ్రస్ ను అందులో పెట్టడం జరిగిందితర్వాతనేటి వరకు ఎటువంటి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయకుండా తనకు సంబంధించిన వారిని ఆ కమిటీలో వేసుకొని గాస్పల్ అసెంబ్లీ సొసైటీ నాదే అని చెప్పుకుంటూ ఫారిన్ ఫండ్స్ కూడా వసూలు చేస్తున్నాడని మా దృష్టికి వచ్చింది కావున సంఘం అందరూ కలిసి జిహెచ్ పిలుపును గాస్పల్ హాల్ అసెంబ్లీ సంఘం నుండి బహిష్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. తదుపరి ఈ బ్యాంకు నగదుకు సంబంధించిన త్వరలోనే చట్టపరంగా ముందుకు వెళ్తామని సంఘ పెద్దలు, సంఘ సభ్యులు తెలిపారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా



**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనంన్యూస్** : గ్యాంబ్లింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యంసేవించేవారిపైనిర్మానుష్యమైనప్రదేశాలలోడ్రోన్‌నిఘా ద్వారా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చునని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ విరత్న ఆమె ఆదేశాలతో ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని సోమందేపల్లి మండలంలోని గుడిపల్లి , పుట్టపర్తి మండల శివారు ప్రాంతాల్లోని శివారు ప్రాంతాల్లో నిర్మానుషమైన ప్రదేశాల పై పోలీస్ సిబ్బంది డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకనిఘాపెట్టారు. బహిరంగంగామద్యంసేవించడం,గ్యాంబ్లింగ్ ,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిగా పెట్టే విధంగా , అటవీ ప్రాంతంలో నిర్మాణస్యమైన ప్రాంతాల తో పాటుగా ఆయా పరిసర ప్రదేశాలలో, తోటలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేశారు .ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం,పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఇతర నేరాలు జరగకుండా డ్రోన్ కెమెరాల తో పుట్టపర్తి సమీప ప్రాంతాలలో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.



# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

ఉపసంహరించు కోవాలన్నారు.తమ ఆస్తులను పరిరక్షించే బాధ్యతను ఇతరులపై వేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. యునైటెడ్ జేఏసీ ఏర్పాటు అయిన తరువాత ఈనెల మూడవ తేదీ నుంచి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమే కాక ఈ చట్టం అమలు అయిన తర్వాత ఏర్పడే అనేక ఆటంకాలు ఇబ్బందుల గురించి నాయకులు వివరించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పే రోజు ఆసన్నమైందని నేతలు హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముస్లిం సమాజం, ప్రజాస్వామ్యవాదులను ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా ఎన్.డి.యే ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఈ సందర్భంగా ముస్లింల హక్కులను కాలరాసే హక్కును ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో ముస్లింల వద్ద ఉన్న లక్షల ఎకరాలను కాజేసే ప్రయత్నంలోనే వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి వారి భూములపై పెత్తనం చెలాయించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టేందుకు ముస్లింలు సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు అశేష జన సందోహం మధ్య ర్యాలీ జరిగింది. అనంతరం సప్తగిరి సర్కిల్ లో నాయకులు ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వం కేవలం కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతోందని వారు విమర్శించారు. గతంలో త్రిపుల్ తలాక్, హిజాబ్, వారు తినే ఆహారం నుంచి ధరించే బట్టల వరకు కూడా వారి మత సాంప్రదాయాలను భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం జరిగిందన్నారు. ఎన్.డి.ఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని వెనక్కి తీసుకోకపోతే మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. తమ ఆందోళనలు ఆరంభం మాత్రమేనని అంతం కాదనే విషయాన్ని గుర్తుంచుకొని వెనక్కు తగ్గాలని నాయకులు సూచించారు. భవిష్యత్తు కార్యచరణను ప్రకటించి రోజువారీగా తమ నిరసనలను పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. గ్రామస్థాయి నుంచి రాజధాని స్థాయి వరకు కూడా తమ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఈ వ్యవహారం మరింత ఉధృతంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మహిళలు కూడా భాగస్వామ్యం అయినందుకువారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, ఏకేఎస్ ఫయాజ్, నదీమ్, కాగజ్ ఘర్ రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు వేముల నదీమ్, నూర్ మొహమ్మద్, ఖాజా, గోల్డ్ భాష, తాజుద్దీన్, ఐఎంఎం భాష,జాకీర్‌హుస్సేన్,అల్లిపీరా,ఖాజాగుల్జర్‌పెట్,సైఫుల్లబేగ్, రహంతుల్లా,ఇషాక్ , యాసీర్, ఇంగ్లీష్ ఛానల్ జాకీర్, జక్రియా, జావీద్, షమీ, అలీ, మసూద్, నియాజ్ అహమ్మద్, ఉమర్ టిప్పు, సుల్తాన్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ నల్లప్ప, తబ్లిక్ జమాత్, సున్ని జమాత్, సిపిఐ జగదీష్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాలనాయకులు,సాకేహరి, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, అబుల్ తనీషా, హారూన్ రషీద్, సూఫీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల మాధవ్ ఎఫెక్ట్ : 11 మంది పోలీసులు సస్పెండ్

వేటేశారు. అరెస్ట్ చేసిన దగ్గర నుంచి కోర్టులో హాజరుపర్చే వరకు పలుమార్లు మాజీ ఎంపీ మాధవ్ నిబంధనలను ఉల్లంఘించినప్పటికీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. దీనిపై గుంటూరు సౌత్ డీఎస్పీతో విచారణ చేయించి, ఆ నివేదిక ఆధారంగా 11 మందిని సస్పెండ్ చేశారు.పోలీస్ సిబ్బందిపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడు, వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు కోర్టులో హాజరుపర్చే సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీనిపై విచారణకు గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయను నియమించారు. మాధవ్‌ను జీజీహెచ్‌లో వైద్య పరీక్షలకు తీసుకెళ్లినప్పుడు అక్కడ ఆయన ఫోన్‌లో మాట్లాడినా బందోబస్తు సిబ్బంది అడ్డు చెప్పలేదు. మీడియా ముందు ప్రవేశపెట్టే ముందు ముసుగు వేసుకోవటానికి నిరాకరించి, తనకే ముసుగు వేస్తారా అంటూ మాధవ్ పోలీసులపై కన్నెర చేశారు.కోర్టు వద్ద పోలీస్ వాహనంలోంచి దిగి నేరుగా న్యాయస్థానంలోకి వెళ్లిపోయారు. ఇవన్నీ పోలీసుల వైఫల్యమేనని ఉన్నతాధికారులు ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో ఆ రోజు బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ, ఎస్సైలు, సిబ్బంది నుంచి డీఎస్పీ భానోదయ వాంగ్మూలాలు నమోదు చేశారు. కస్టడీలో ఉన్న వ్యక్తికి మరో వైఎస్సార్సీపీ నాయకుడు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చినా అక్కడున్న పోలీసులు పట్టించుకోకపోవడానికి కారణాలేంటీ? ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారన్నది ఆరా తీశారు.మాజీ ఎంపీని నల్లపాడు స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు వైద్య పరీక్షలకు తీసుకెళ్లి అక్కడి నుంచి ఎస్పీ కార్యాలయానికి, తర్వాత కోర్టుకు తరలించే వరకు బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ, ఎస్సై, ఇతర సిబ్బందిని డీఎస్పీ భానోదయ విచారించారు. ఈ నివేదిక ఆధారంగా 11 మంది పోలీస్ సిబ్బందిపై గుంటూరు రేంజ్ ఐజీ వేటేశారు. గోరంట్ల మాధవ్ అరెస్ట్‌లో నిర్లక్ష్యంగా ఉన్న 11 మంది పోలీసులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు ఏఎస్ఐలు ఉన్నారు. అదే విధంగా మరో హెడ్ కానిస్టేబుల్‌తో పాటు ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సీతారామయ్యను కూడా బదిలీ చేశారు.

# 16న గుడిబండలో ఉచిత కంటి గుండె ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం

**గుడిబండ,ఏప్రిల్ 13,మనం న్యూస్:** ఇదే నెల 16న బుధవారం మండల కేంద్రమైన గుడిబండలో చిన్నపిల్లలు,పురిటి పిల్లలు ఉచిత వైద్య శిబిరంతో పాటు,కంటి,గుండె, చెవి,ముక్కు, గొంతు పరీక్షలు,అవురేషన్ ల ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు చిన్న,పురిటి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.దినకర్ తెలిపారు.ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ మా తండ్రి డాక్టర్ నరసింహప్ప జ్ఞాపకర్థం మడకశిర నియోజక వర్గంలోచిన్న పిల్లలు,పురిటి పిల్లలు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. దీనిలో భాగంగానే కంటి,గుండె అవురేషన్ లు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నమన్నారు. ఈసారిగుడిబండలో చెవి,ముక్కు, గొంతు పరీక్షలు, ఆపరేషన్లు శిబిరం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఉచితకంటిప్యాకో (లెజర్)ఆపరేషన్ ఉచితంగా చేయించడం జరుగు తుందన్నారు. 16న బుధవారం మండల కేంద్రమైన గుడిబండ లోని వెలుగు కార్యాలయం ఎదురుగ ఉన్న ఖాళీ స్థలంలో సంత మార్కెట్ వద్ద నిర్వ హించేఉచిత మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాల్సిందిగాడాక్టర్ తెలిపారు. కంటి,గుండె ఆపరేషన్‌కువచ్చేవారుతమఇరిజినల్ ఆధార్, బియ్యం, ఆరోగ్యశ్రీ కార్డులతో పాటు రెండు కలర్ ఫొటోలు,మొబైల్ ఫోన్‌లతో హాజరు కావాల్సిందిగా డాక్టర్ఎం.దినకర్,శాంతిరాంకంటి అస్పత్రి క్యాంప్ ఇంచార్జిసురేష్‌కోరారు. మరి న్నివివరాలకు 9980 269622,6361707972మొబైల్‌నం బర్లుకు ఫోన్‌ద్వారాసంప్రదించలసిందిగాఅయన తెలిపారు.

# శ్రీ చిక్కణ్ణేశ్వర రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవుడు మనకు ప్రత్యక్షంగా కనపడకపోయిన ఆ దేవుడు ఏదో ఒక రూపంలో కనిపిస్తాడు అనడానికి గొప్ప ఉదాహరణ చిక్కణ్ణేశ్వర స్వామి.ఈ ప్రాంతంలో మనిషి గా జీవించి ఎన్నో మహిమలను చూపించిన మహనీయుడు శ్రీ చిక్కణ్ణేశ్వరస్వామి అని పేర్కొ న్నారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ వేడుకలకు చుట్టు పక్కల ప్రాంతాల నుండి వేలాది మంది తరలివచ్చి స్వామి వారి కి అత్యంత భక్తి శ్రద్దలతో ఆరాదిస్తూ మొక్కులు తీర్చుకుంటారు. దశాబ్దాల కాలంగా భక్తులు, ప్రజలు, అభిమానులు ప్రేమానురాగలు పొందుతున్న స్వామి వారి రథోత్సవ వేడుకలకు నేను హాజరుకావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్ లో ఇంకా పెద్ద ఎత్తున నిర్వహించడానికి ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటాం. భక్తులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. భవిష్యత్‌లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా, స్వామి గతంలో ఆయన చూపించిన నిజరూ పాలను జనాల్లోకి తీసుకెల్తు ఆలయాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు అందరూ ఐక్యతతో ముందుకు తీసుకెళ్లారన్నారు. ఈ కార్యక్రమం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కర్ణాటక నాగేపల్లి మట్టల పండగ

– మట్టల ఆదివారం పండగ సందర్భంగా కింగ్స్ చర్చ్‌లో ఈ మట్టల ఆరాధన ప్రార్ధనలు



**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనంన్యూస్ :** క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండుగకు ముందు జరుపుకొ నే మట్టల ఆదివారం ను పుట్టపర్తి మండల పరిధిలోని కర్ణాటక నాగే పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. కర్ణాటక నాగేపల్లి కింగ్స్ చర్చ్ నందు ఈ మట్టల ఆరాధన ప్రార్ధనలు పాస్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జిల్లాలోని అన్ని చర్చలలోఆదివారం ఘనంగా నిర్వహించార ని ఆయన తెలిపారు. ఈ మట్టల ఆదివారంగురించిభక్తులకుఆయన వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కింగ్స్ చర్చి నుండి భక్తులు, పిల్లలు మట్టల చేత పట్టుకొని, గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ పలువురుకు పండ్లు ను పంచిపెట్టారు. అనంతరం పాస్టర్ సులేమి కింగ్స్ చర్చ్ యూత్ సభ్యులు పాల్గొని కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

## గుత్తిలో ప్రత్యేక వాటర్ సప్లై డ్రైవ్ నిర్వహించిన మున్సిపల్ కమీషనర్

**గుత్తి రూరల్ ఏప్రిల్ 13 ( మనం న్యూస్):** గుత్తి లో ప్రత్యేక వాటర్ సప్లై డ్రైవ్ నిర్వహణ లో భాగంగా గుత్తి మునిసిపాలిటీ యందు వేసవి కాలపు నీటి ఎద్దడి పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేక వాటర్ సప్లై డ్రైవ్ ను మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా పట్టణము యందు కొత్త బోర్లు వేయించి వాటి ద్వారా నీటి సరఫరా చేయుటకు మరియు వేసవి కాలపు నీటి సమస్యలను అధిగమించుటకు గాను స్థానిక గుంతకల్లు రోడ్డు బ్రిడ్జి కింద ప్రాంతములో బోర్ వేయిస్తున్న పనులను తనిఖీ చేసిన మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎండాకాలం పరిస్థితుల వలన కలగబోయే నీటి సరఫరా అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని నీరు సమృద్ధిగా లభించే మునిసిపల్ ప్రాంతములో కొత్త బోర్లు వేయిస్తున్నామని కమీషనర్ జబ్బర్ మియా తెలిపారు.



## కబరస్థాన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కణేకల్లు ఏప్రిల్ 13 మనంన్యూస్ :** పట్టణ కేంద్రం లోని కబరస్థాన్ (ముస్లింల స్మశానం) సేవ,అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ఆదివారం స్థానిక ఈద్గా మైదానంలో ఆదివారం కబరస్థాన్ సేవా, అభివృద్ధి కమిటీ ఎన్నిక ను నిర్వహించారు.ఈ మేరకు కమిటీ అధ్యక్షత వహించిన నురాని మస్జిద్ ముతవల్లి ఆఫ్ఘన్ హుస్సేన్ సాబ్,ముస్లిం సోదరుల నేతృత్వంలో ఆ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.వారి వివరాలు ఇలా నూతన కమిటీ అధ్యక్షులు హనుమపురం ఎస్ బషీర్ అహమ్మద్,ఉప అద్యక్షులు ఉరవకొండ మొబైల్ బాషా,కార్యదర్శి జక్రియ ,ఉప కార్యదర్శులు సీపీఐ గౌస్ పీర్,కళ్యాణదుర్గం షాకిర్,కోశాధికారి పెద్దదేవర నబీ సాబ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తపాల్ అయూబ్, మాల్యం ఫారుక్, కే.దాదాపీర్,అఫ్ఘాన్ అన్వర్ బాషా,ఏం జమిల్ అహమ్మద్, ఎన్ మహాబూబ్ పీరా లతో పాటు మరో 24 మంది సభ్యులు ఎంపికతో నూతన కార్యవర్గం ఏర్పాటైనదని వారు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ కమిటీకి గౌరవ సలహాదారులు షేక్.మహమ్మద్ గౌస్(మాజీ సర్పంచ్ ఫకృద్దీన్ సాబ్ కుమారుడు), అఫ్గాన్ హాజీ మాహాబూబ్ సాబ్,పెద్ద దేవర అబ్దుల్ హమీద్ సాబ్,అఫ్గాన్ చిన్న ఫకృద్దీన్,ఏంసీ వన్నూర్ సాబ్,అఫ్గాన్ హుస్సేన్ సాబ్ లను కూడా కమిటీ ఎంపిక చేసింది.ఇక నుంచి కబరస్థాన్ పై నూతన కమిటీ పూర్తి పర్యవేక్షణ,బాధ్యతలు, గ్రామం లోని ముస్లింల సలహామేరకు పని చేయడం జరుగుతుందని కమిటీ బహిర్గతం చేసింది. ఈ కార్యక్రమం ముస్లిం మత పెద్దలు,సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద భాదితులను ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించిన ఎంపి బీకే



**హిందూపురం టౌన్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :** సిరా బి కొడికొండ హైవే పరిగి ధనాపురం మధ్యలో హిందూపురం కోటిపి చౌడమ్మ దేవస్థానానికి భజనకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఆదివారం తెల్లవారుజామున 4:30 గం.కు గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీ కొనడంతో 14 మంది ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రమాదం జరిగింది. ప్రస్తుతానికి 3 మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. మరో 8 మంది హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే విషయం తెలుసుకొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్ధసారథి మరియు మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ వారిని పరామర్శించారు.ఆటోలో ప్రయాణిస్తున్న వారంతా రొద్దం మండలం దొడగట్ట గ్రామానికి చెందినవారని తెలిసింది. మరికొంత సమాచారం తెలియాల్సి ఉంది.హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలం ధనాపురం హైవే వద్ద తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఆటోని ఢీకొనడంతో మెరుగైన చికిత్స కోసం గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్ధసారధి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను ఆదివారము పరామర్శించారు. భాదిత కుటుంబ సభ్యులను ఓదార్చి అలాగే చనిపోయిన మృతదేహాలకు నివాళులర్పించారు.ప్రమాదం జరిగిన తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని బాధితులకు న్యాయం చేయాలని పోలీసులు అధికారులను ఆదేశించారు. అనంతరం పార్ల మెంట్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ జరిగిన సంఘటన ఒక దురదృష్టకరం మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ప్రమాదంపై దిగ్భంతి. వ్యక్తంచేశారు.బాధితులకున్యాయంచేయాలనిపోలీస్అధికారులను ఆదేశించాం. తప్పకుండా బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకొని న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట హిందూపురం మునిసిపల్ ఛైర్మెన్ రమేష్ కుమార్,తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంత నిర్లక్ష్యమా...

- మాపోలాన్ని సర్వేచేయండి మహాప్రభో
- ఆరు నెలలైన పట్టించు కోలేదనిమహిళా రైతు ఆవేదన
- పలుమార్లు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం శూన్యం



**శెట్టూరు ఏప్రిల్ 13 మనంన్యూస్ :** పొలాన్ని కొలవడం కోసం పలుమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా.. అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని మండల కేంద్రానికి చెందిన మహిళా రైతు గొల్ల ఈరమ్మ ఆవేదన వ్యక్తంచేశారు.అయితే గతంలో రీసర్వే చేసినప్పుడుకూడాతమకు న్యాయం జరుగాక పోగా తమ పొలాన్ని సర్వే చేయించుకోవాలని గత2024అక్టోబర్10తేదీన మీసేవ కేంద్రంలో ఆన్లైన్ చలానా దరఖాస్తు చేసుకు న్నారు.సర్వే నెంబర్206-10నందు గల పొలానికి హద్దులు చూపా లనిరెవెన్యూ అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేసి దాదాపుగాఆరు నెలలుకా వస్తున్నా అధికారులు ఏమాత్రం స్పందించలేదని.. రైతులు ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని మండలంలోని ప్రజలు చర్చించుకొంటున్నారు..ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుకు న్యాయం చేయా లని రైతు గొల్ల ఈరమ్మకోరారు..ఈ విషయం పై తహసీల్దార్‌నువివరణకోరగా... వెంటనే రైతుకు న్యాయంచేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు...

## వామ్మో...డేంజర్

- మరమ్మత్తు పేరుతో తొలగించారు అమర్చడం మరిచారు
- ఇంత నిర్లక్ష్యంఎందుకని గ్రామస్థులకు పలుఅనుమానాలు
- నెల రోజులు కావస్తున్నా ట్రాన్స్ఫార్మర్ అమర్చలేదని గ్రామస్థులు ఆవేదన

**శెట్టూరు ఎప్రిల్14 మనంన్యూస్ :** ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడం తో రాత్రిళ్ళు విద్యుత్ సరఫరా కు అంతరాయం జరుగుతూ ఉంటుంది. వర్షం కారణంగా ఉరుములు మెరుపులకు ఎక్కడో ఒకచోట విద్యుత్ సమస్యలు తలెత్తుతూనే ఉంటాయి కాబట్టి ముందస్తుగా.. విద్యుత్ అధికారులు గ్రామాల్లో పర్యటంచి ఎక్కడ విద్యుత్ సమస్య లుఉన్నవాటిని పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అధికారులు కేవలం ఒక సింగిల్ ట్రాన్ఫార్మర్ ను మరమ్మతుపేరుతో తొలగించి నెలరోజులు కావస్తున్నా ఆ ట్రాన్ఫార్మర్ నుసంబంధిత అధికారులు అమర్చటంమరిచి పోయారని మండల పరిధిలో గల అనుం పల్లిగ్రామం బాపూజీ నగర్ కాలనీ వాసులుఆవేదన వ్యక్తంచేశారు. గత వారం నుండి వర్షాలు కురుస్తుండటంతో రాత్రి సమయాల్లోఅటువైపుగా వెళ్తున్న ప్రజలు విషపురుగుల బెడదకు బెంబేలెత్తు తున్నారు.అంతే కాకుండా అకస్మాత్తుగాఏవైనాప్రమాదాలు జరిగితే మబ్బుల్లో ఎక్కడికి వెళ్లాలో దిక్కుతోచని స్థితిలో ఆ కాలనీ వాసులు బయన్దోళన చెందుతున్నారు. ట్రాన్ఫా ర్మర్ తొలగించిన స్తంభంలో విద్యుత్ తీగలు బహిరంగంగాప్రదేశం లో ఎలా పడితే అలా వదిలేసి నెలరోజులు కాలయాపన చేసారని పిల్లలు పెద్దలు మహి ళలుతమ అవసరాలనిమిత్తంఎప్పుడుఅటువైపుగా వెళ్తూనే ఉంటారని విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికికారణంఏమిటనిఆకాలనీవాసులువాపోయారు.ఇప్పటికైనా సంభందిత అధికారులుస్పందించి ట్రాన్ఫార్మర్ ను అమర్చాలనిగ్రామస్థులు కోరారు.





## తప్పు చేశారు.. తాడు కట్టారు!




అనంతపురం నగర నడిబొడ్డున బళ్లారి బైపాస్ కు సమీపంలో ఉన్న విజయ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోలు బంకులో చిప్పు ఉన్నట్లు ఇటీవల అధికారులు గుర్తించారు. లక్షల మంది వాహనదారులను మోసం చేసి తప్పు చేసిన యజమానులు చివరకు బంకు తాడు కొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు.

– మనం న్యూస్,అనంతపురం అగ్రికల్చర్

## ఉదుగూరు శ్రీ కెంచమాంబదేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం, ఏప్రిల్ 13, మనంన్యూస్:** కుంచిటి వక్కలిగా సముదాయం, సోమేనళ్ళి జానకల్లు గోత్రంనకు సంబందించినఅమరాపురం మండలం, ఉదుగూరు శ్రీ కెంచమాంభదేవికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం పట్టం పూజారప్పసిద్దేశ్వరస్వామి తెలిపారు. ఉదయంవివిధ అభిషేకములు, కుంకు మర్చనలు జరిపి ప్రత్యేక అలంకరణచేసి, నైవేద్యం సమర్పించిన మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్ర మంలో ఈ ప్రాంత భక్తులే కాక ఉదుగురు శ్రీ కెంచమాంభదేవి కట్టేమనే కు చెందిన అన్నదమ్ములు,అక్కాచెల్లెమ్మలు,నెంటరు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**అమరాపురం, ఏప్రిల్ 13,మనంన్యూస్:** నొలంబరాజులు పాలించిన, అతిపురాతనమైన ప్రసిద్ధి గాంచిన శైవలి క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారికి ఆదివారం ప్రత్యేకపూజలునిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులుసిద్దలింగేశ్వరస్వామితెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ పూజలు జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహామంగళహారతితీర్థప్రసాదం వినియోగించారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు, యాత్రికులకు ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాలయం కమిటీ చైర్మన్ కె. కరేగౌడ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలోఈప్రాంతభక్తులేకాకకర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణరాష్ట్రంలోనివివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు యాత్రికులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నుండి నలుగురుపై సస్పెన్షన్ వేటు

**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనం న్యూస్** : భారత విద్యార్థి ఫెడరేషన్ పుట్టపర్తి జిల్లా నాయకులుగా ఉన్న పవన్ కుమార్,హర్ష కుమార్,, భగత్ ,నందీష్ ,సాయి అను నలుగురిని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ నామాల నాగార్జున ఆదివారం ఒక ఒక ప్రకటనలో తెలియజేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పుట్టపర్తి జిల్లాలో అనేక ఉద్యమాలు చేయడం జరుగుతుందనీ అయితే ఇటీవల కాలంలో సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సంఘం నిర్మాణం సంఘం కార్యక్రమాల ఆలోచనలను విరుద్ధంగా వ్యవహరిస్తున్నటువంటి పవన్ కుమార్, హర్ష ,భగత్, నందీష్ ,సాయి లను గతంలోని మందలించడం జరిగిందని . అయితే వారి ప్రవర్తనలో తీరుమారకుండాసంఘంనిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో వారిపైభారతవిద్యార్థిఫెడరేషన్ఎస్ఎఫ్ఐవిద్యార్థిసంఘం నుంచి బహిష్కరిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ ప్రకటించిందనీ తెలిపారు.

## రోడ్డు ప్రమాదం పైరాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దిగ్భ్రాంతి

### క్షత గాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశం



**అనంతపురం ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి** : శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలం ధనపురం క్రాస్ వద్ద హైవేపై ఆటోను మరో వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు మహిళలు మృతి చెందడం పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయాలపాలైన మరో ఆరుగురికి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యాధికారుల్ని మంత్రి ఆదేశించారు. కోటిపి చౌడేశ్వరి ఆలయానికి వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరగడం దురదృష్టకమన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతిని అందజేశారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అగళి మండల ఆణిముత్యాలు

### విద్యా నిధి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం







**అగళి, ఏప్రిల్ 13 మనం న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో పరిగి మండలంలోని కాలువపల్లి గ్రామ సమీపాన ఉన్న నిషా డిజైన్స్ పక్కన ఉన్న విద్యానిధి జూనియర్ కళాశాలలో చదువుతున్న అగళి మండలానికి చెందిన ఆణిముత్యాలు ప్రభంజనం సృష్టించారు. అగళి మండలం కసాపురం గ్రామానికి చెందిన రాజన్న నాగరత్న దంపతుల కూతురు పేదింటి బిడ్డ ఆర్. మేఘన సీనియర్ ఎంపీసీ గ్రూపులో 983 మార్కులతో విద్య నిధి కాలేజీ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా అగళి మండలం అగళి గ్రామానికి చెందిన హెూటల్ షణ్ముఖ కూతురు మమత జూనియర్ బైపీసీ గ్రూపులో 433 మార్కులతో కాలేజీ టాపర్‌గా నిలిచింది. అదే విధంగా అగళి మండలం అగళి గ్రామానికి చెందిన సూర్యపత్రిక విలేకరి భోజరాజు కూతురు బి. ఉష జూనియర్ బైపీసీ గ్రూపులో 432 మార్కులు సాధించి ద్వితీయ శ్రేణి విద్యానిధి కాలేజీ టాపర్‌గా నిలిచింది. అగళి మండలం నందరాజన పల్లి గ్రామానికి చెందిన మహిళ సంఘాల యానిమేటర్ రామన్న కూతురు తేజస్విని సీనియర్ ఎంపీసీ గ్రూపులో 973 మార్కులతో ద్వితీయ శ్రేణి విద్యానిధి కాలేజీ టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా అగళి మండలం కోడిపల్లి గ్రామానికి చెందిన ఐకెపి సీసీ కదురప్ప కూతురు కే నేత్రావతి సీనియర్ ఎంపీసీ గ్రూపులో 958 మార్కులు పొంది 4వ స్థానంలో కాలేజీ టాపర్ గా నిలిచింది. (వందల ఎకరాల ప్రాంగణం పెద్ద పెద్ద భవనాలు ఉన్న కాలేజీలను ఎన్నుకోకుండా ఈ కాలేజీ ని ఎన్నుకోవడం పట్ల ఇప్పుడు సంతోషంగా ఉందని విద్యార్థుల పేరెంట్స్ అన్నారు) గ్రామీణ ప్రాంతాలనుంచితమపిల్లలుచదువుకొనిపై చదువులకు విద్యానిధి కాలేజీ ని ఎన్నుకోవడంతో అక్కడ నిష్టాతులైన అధ్యాపకుల బోధన కారణంగానే తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు సాధించ గలిగారని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గుత్తిలో వక్ఫ్ బిల్లును వ్యతిరేస్తూ ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**గుత్తి రూరల్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :** ముస్లిం మైనారిటీల హక్కులను కాలరాసే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాల్సిందేనని ముస్లిం మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లును వ్యతిరేస్తూ అనంతపురం జిల్లా గుత్తి ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నిజామి షాది ఖాన నుండి గాంధీ సర్కిల్ మీదుగా రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగాముస్లింమైనారిటీనాయకులు మాట్లాడుతూదేశంలోనిముస్లిముల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును తీసుకొచ్చిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కు, జాతి, మతం, కులం,లింగ బేధాలులేకుండాచూడాల్సిన ప్రభుత్వా లే మైనారిటీలు, వారి ఆస్తులను లక్ష్యంగా చేసుకుని సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేందుకు యత్నించడం బాధాకమన్నారు. ప్రధానినరేంద్రమోదీనిరంకుశ, అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. వక్స్ బోర్డు బిల్లులో ఉపసంహరించకపోతే పెద్దఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అబూబకర్, గౌరవ సలహాదా రులు డి. మైనుద్దీన్, ఎస్. అన్వర్ సాహెబ్, ఉమర్, ప్రజా వైద్యశాల హాస్పిటల్ ఇస్మాయిల్, డి. హుస్సేన్ ల్పీరా, వలి సాబ్, జుబేర్ మౌలానా, అబ్దుల్ హై( ఖాజీ సాబ్), బిఎంఎస్ రఫీ దిన్, బషీర్, ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకం రఫీ, ఉపాధ్యక్షుడు ఎస్ఎండి రియాజ్, కార్యదర్శి అబ్దుల్ జిలాన్, జాయింట్ కార్యదర్శి అప్పేచెర్ల దస్తగిరి, ట్రెజరర్ బంగారు షాపు నజీర్ అహ్మద్, కమిటీ సభ్యులు కోట వై.ఎండి. ఫయాజ్, రఫీ ఖాన్, బంగారు షాపు ఇస్మాయిల్, కటిక మున్న ,డిష్ అన్వర్, కటిక అన్వర్ కార్యాలయ కార్యదర్శి,అజీజ్ ఖాన్, కార్పెంటర్ మహబూబ్ బాషా, స్పా వాటర్ స్కిందర్, ఆజం హుస్సేన్, మస్తాన్ నూర్ నాయక్, బేల్దర్ అన్వర్, కటిక మున్న, మహబూబ్ బాషా, వెల్డింగ్ అబ్దుల్ రౌఫ్,%ఎం% జమీర్, మహబూబ్ బాషా, కటిక ఆరిఫ్ ఉల్లా, మార్తాండ ఆన్సర్, అబ్దుల్ షఫీ, ఖాజా ఖాన్, మార్తాండ్ అన్వర్ ,ఖాజా, మొహమ్మద్ రఫీ, హెచ్ఎం నబి రసూల్ ,కేజీఎన్ ముల్ల షాషావలి, రైల్వే ముకబుల్ హుసేని, అంగడి సయ్యద్ బాషా, గోరమాబు, మేస్త్రి అన్వర్, రహమతుల్లా, వెల్డింగ్ షాషావలి, కార్పెంటర్ మస్తాన్, షేక్షా, చేన్నాజీ, కిరాణా రఫీక్, రషీద్,కటికమహమ్మద్, డిష్ కాజా, లీగల్ అడ్వైజర్ ఇస్మాయిల్ ,మీడియా కోఆర్డినేటర్ ఏబీఎన్ ఆయుబ్, ఎన్టీవీ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో ప్రారంభమైన రత్నగిరి శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మీ బ్రహ్మోత్సవాలు

### - నేడు అమ్మవారి బ్రహ్మరథోత్సవం




**రొళ్ల, ఏప్రిల్ 13,మనంన్యూస్:** రొళ్ల మండలం, ప్రసిద్ధి గాంచిన ఐతిహాసిక క్షేత్రమైన రత్నగిరి శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మీ బ్రహ్మోత్సవాలు ఆదివారం భక్తి శ్రద్దలతో ఘనంగా ప్రారంభయ్యాయి. రాత్రి అమ్మవారి జలది ఉత్సవం, కళశ స్థాపన పూజలతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. నేడు 14న సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి బ్రహ్మ రథోత్సవం, రాత్రి హారతి,రాత్రి మహారథోత్సవం, దూళికోత్సవం. 15న మంగళవారం ఉదయం వసంతోత్సవం, గంగాపూజ హారతులు. 16బుధవారం నుంచి 19 శనివారం వరకు గ్రామాల భక్తుల నుండి హారతులు, రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ విశేషపూజలు. 20న ఆదివారం పోతులరాజుల నుంచి పూజలు ఇతర భక్తి కార్యక్రమాలు. 21న సోమవారం రాత్రి 9గంటలకు బండారం ఉత్సవంతో శ్రీ కొల్లాపురి మహాలక్ష్మీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు సంపూర్ణమవుతాయి. 13నుంచి 21వరకు రత్నగిరిలో పాజువులు జాతర కూడా




నిర్వహించడం జరుగుతుంది. కావున సమస్త యావన్మంది భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీ దేవి కృపకు పాత్రులు కావాల్సిందిగా రత్నగిరి మహాశంస్థానం దొరలు, గౌడరు, కరణం, పురోహితులు, కైవాడస్తులు,రత్నగిరి గ్రామస్తులు, చుట్టూప్రక్కల గ్రామాల ప్రజలు కోరారు.

# గ్రామ సభల్లో పాల్గొనండి..గ్రామాభివృద్ధికి పాటుపడండి..




## ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నేతల పిలుపు

**అనంతపురము ఏప్రిల్ 13 మనంన్యూస్ ప్రతినిధి:** గ్రామసభల్లో పాల్గొనండి.. గ్రామాభివృద్ధికి పాటుపడండి అనే నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె. అల్తాఫ్, ప్రధాన కార్యదర్శి ఎం. సాంబశివుడు, తదితర నాయకులుఅనంతపురము మండల పరిధిలోని కక్కలపల్లి పురవీధుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి పాటుపడండి అనే అంశాన్ని మైక్ ద్వారా ప్రజలకు తెలియజేస్తూ నినాదాలు చేశారు. గ్రామసభల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఓటర్లు అందరూ పాల్గొనాలని ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి గ్రామాలు పట్టుకొమ్మలని, అటువంటి గ్రామాలలో యువత హక్కులు, చట్టాలపై అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. ప్రశ్నించాల్సిన గొంతులు మూతపడి, చేతులు కట్టుకొని అధికారుల చుట్టూ తిరుగుతూ లంచాలు ఇచ్చి వారిని మరింత అవినీతి పరులుగా మారుస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరణలు చేసి సుపరిపాలన కోసం ప్రజలే ఎవరి సమస్యలు వారే పరిష్కరించు కోవడానికి గ్రామసభల ద్వారా అవకాశం కల్పించారన్నారు. కావున ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు గ్రామసభలలో పాల్గొని తమ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో తాగు నీరు, మరుగుదొడ్లు,రోడ్లు, విద్యుత్, పన్నులు, ఆస్తి రికార్డులు వంటి సమస్యలు, పంచాయితీ ఆదాయ,ఖర్చులు వివరాలు అడిగి తెలుసు కోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించు కోవాలని, గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా నాయకులు కె.సుబ్బరాయుడు, సదాశివ,తిరుపాలు, వేదిక రూరల్ అధ్యక్షులు ఎస్.ఫణిభూషణ్, నాయకులుబాబా ఫక్రుద్దీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీపై అసత్య ఆరోపణలు : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె, ఏప్రిల్ 13 మనం న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంపై అసత్య ఆరోపణలు చేసి మతవిద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలో భాగంగా వ్యవహరిస్తున్నారని శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ భూమన కరుణాకరరెడ్డిని తీవ్రంగా ఖండించారు. ఆయన చేసిన ఆరోపణలు టీటీడీ పరువు, విశ్వసనీయతను దిగజార్చే కుట్రలో భాగంగా ఉన్నాయని ఆమె మండిపడ్డారు. గోమరణాలపై తప్పుడు ప్రచారం : కరుణాకర రెడ్డి గోశాలలో 100 ఆవులు చనిపోయాయని ఆరోపించిన విషయంపై స్పందించిన శ్రావణి శ్రీ గారు, ఆ ఆరోపణ పూర్తిగా అవాస్తవమని తెలిపారు. గత మూడు నెలల్లో 40 ఆవుల మృతులు ఈ సహజ కారణాలవల్లే జరిగినవని చెప్పారు. కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్‌లో చూపిన ఫోటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవీ కావని, అవి మరెక్కడివో అని ఆమె పేర్కొన్నారు.గోశాల నిర్వహణపై విమర్శల ఖండన : టీటీడీ గోశాల నిర్వహణ పట్ల దేవస్థానం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, 260 మందికిపైగా సిబ్బంది రోజూ గోవుల సంరక్షణ చేస్తూ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గోవుకు జియో ట్యాగ్ చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. శుభ్రత, బ్లీచింగ్ వంటి పనులు ప్రతిరోజూ జరుగుతున్నాయని వివరించారు.కరుణాకరరెడ్డి గతంలో తాను నాస్తికుడినని ప్రకటించడమే కాకుండా, “అదో నల్లరాయి.. దానికి చెప్పు విసిరితే ఏమవుతుందంటూ” వంటి వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తుచేశారు. ఆయన టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన అవినీతి, అపచారాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు పునఃరంగ ప్రవేశం చేసి మళ్లీ దేవస్థానాన్ని దెబ్బతీసే కుట్రలో ఉన్నారని ఆమె ఆరోపించారు.చట్టపరమైన చర్యల ఆవశ్యకత మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా, కోటిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది

## డి.ఎస్.పి హేమంత్ కుమార్

**ధర్మవరం ఏప్రిల్ 13 మనంన్యూస్:** రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందని డీఎస్పీ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ రక్తదాన శిబిరాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయన్నారు. కన్నా వెంకటేష్ అందిస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలన్నారు. పోలీస్ శాఖ తరపున తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కన్నా వెంకటేష్ మాట్లాడుతూ యువత సహకారంతో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో 28 మంది రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. రక్తదాన శిబిరాలు ప్రతి సంవత్సరం పలుమార్లు నిర్వహిస్తున్నామని, రక్తదాన శిబిరానికి స్పందన రావడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గోపి కుమార్, కౌన్సిలర్ కేతా లోకేష్, డాక్టర్ నరసింహులు, చంద్రశేఖర్, నాగరాజు, జయప్రకాష్, ఉదయ్ కుమార్, నాగరాజు, విష్ణు, నరేంద్ర, శివయ్య, శంకర ,వీరప్ప పాల్గొన్నారు.



# నేటి నుంచి మడకశిరలో శ్రీ కనుమమారెమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభం

**మడకశిర,ఏప్రిల్ 13,మనంన్యూస్:** నేడు సోమవారం నుంచి 19శనివారం వరకు మడకశిర పట్టణంలో శ్రీ కనుమ మారెమ్మ జాతర మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు,స్థానిక వాల్మీకి సంఘం అధ్యక్షులు చింతపండు మోహన్ కుమార్,పట్టణ ప్రజలు తెలిపారు. 14న సోమవారం శ్రీ కనుమ మారెమ్మను కనుమ నుంచి మడకశిర పట్టణంలోని శ్రీ కొల్లాపురధమ్మ దేవాలయందగ్గరకుతీసుకునివచ్చి రాత్రికి జలది ఉత్సవం. 15న మంగళవారం అన్ని కులాలు వారీగా హారతి(దీపాలు)ఉత్సవం. 16న బుధవారం సాయంత్రం 5గంటలకు పోతుల రాజు వారిచే పూజ కార్యక్రమం. 17,18న గురు,శుక్రవారం రెండు రోజులు శ్రీ కనుమ మారెమ్మను మడకశిర పట్టణంలోని పురవీదులలో ఊరేగింపు. 19న శనివారంసాయంత్రం శ్రీ కనుమ మారెమ్మకు వీడ్కోలుఉత్సవకార్యక్రమంనిర్వహించనున్నట్లుమడకశిర పట్టణం యావన్మంది ప్రజలు తెలిపారు. కావున యావన్మంది భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.



# ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి వార్షిక పూజ, జలది, జ్యోతుల ఉత్సవం



**అగళి,ఏప్రిల్ 13 మనం న్యూస్ :** మండల పరిధిలోని కోడి పల్లి గ్రామంలో ఆంజనేయస్వామి గుడి కట్టు బలిజ సేవ దేవస్థానం సమితి ట్రస్ట్ తరపున ఆంజనేయ స్వామి దేవాలయంలో రెండు రోజులపాటు వార్షిక పూజ జలది జ్యోతుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం లోపు బలిజ అన్నదమ్ములందరూ దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మొదటి రోజైనా శనివారం సాయంకాలం 6 గంటలకు ఆలయ పూజారి ఆంజనేయ స్వామి మూల విగ్రహానికి పంచామృత అభిషేకాదులు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణతో పూజలు నిర్వహించి మహా మంగళ హారతి, ప్రసాదం వినియోగించారు.మరుసటి రోజు ఆదివారం తెల్లవారుజాము నాలుగున్నర గంటల నుండి ప్రత్యేక అర్చకులు వేదమంత్రోచరణలతో మేళ తాళాల వాయిద్యాల నడుమ 6 గంటల వరకు జలది ఉత్సవం,ఉదయం ఎనిమిది గంటలకు ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకం, ప్రసాద వినియోగం, అనంతరం భక్తులకు ఉపహారం వినియోగించారు.అలాగే 11 గంటల వరకు చౌలోపనయనం జరిపారు. మధ్యాహ్నం 12:30 నుండి జ్యోతుల ఉత్సవం మధ్యాహ్నం ఒంటిగంటకు సరిగ్గా మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. తదనంతరం మధ్యాహ్నం 1.30 నుండి అన్న ప్రసాద సంతర్పణ చేశారు సాయంత్రం 6.30 నుండి ఆంజనేయ స్వామి ఉత్సవాలు నిర్వహించారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఉత్సవాలు ఆదివారంతో ఈకార్యక్రమాలు ఆంజనేయస్వామి గుడి కట్టు బలిజ సేవా దేవస్థానం సుమతి ట్రస్ట్ గ్రామస్తులు భక్తాదుల సహకారంతో ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలతో నిర్విఘ్నంగా ఎటువంటి ఆటంకాలు సమస్యలు లేకుండా ముగిసాయి. ఈ కార్యక్రమంలోఆంజనేయ స్వామి స్వామి గుడికట్టు అన్నదమ్ములు బాంధవ్యులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా అమరాపురంలో మహావీర్ జయంతోత్సవ వేడుకలు

**అమరాపురం,ఏప్రిల్13,మనంన్యూస్:** మండలకేంద్ర మైన అమరాపురంలో ఆదివారం జైన్ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహావీర్ జయంతోత్సవ వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతీ,తీర్థ ప్రసాద వినియోగం గవించారు. స్వామి వారి ఉత్సవమూర్తిని పల్లకిలో కూర్చుండబెట్టి,మేళా తాళాలతో పట్టణం లోని జైన్ దేవాలయం నుండి పట్టణంలో ఊరేగింపు చేపట్టారు. దేవాలయం కమిటీఆధ్వర్యంలోభక్తులకుఅన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోస్థానికజైన్‌సోదరసోదరిమణులు,బెంగళూరు,తుమకూరు,బళ్లారి, చిత్రదుర్గం,హాసన్‌సిరా,పావగడ,హిరియురు,ఉమ్మడి అనంతపురము జిల్లా తదితర ప్రాంతాలనుంచిఅధికసంఖ్యలోజైన్ సోదరులు,మహిళలు భక్తులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా సంగమేశ్వర స్వామి పారవేట ఉత్సవం



సిఐ రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు

**(కూడేరు) ఏప్రిల్ 13 మనం న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కూడేరు శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి పారవేట ఉత్సవం, పరుష భక్తులతో స్వామివారి ఆలయ ప్రాంగణ మంతయు కిటకిటలాడినది జిల్లా నలమూలాల నుండే కాక పక్క రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు తండోపతండాలుగా కదిలి వచ్చి శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వాముల వారిని దర్శించుకుని భక్తులు మృక్కులు స్వాములవారికి సమర్పించడం అయినది, శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆదివారం పరుసు సందర్భంగా ఆణిముత్యాలు పౌరాణిక నాటకము దేవాదాయ శాఖ వారిచే నాటకముల ప్రదర్శించ బడినది, ఈ సందర్భంగా కూడేరు పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ సిఐ రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణం అంతా మహిళ భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారి దర్శన



నిమిత్తం వచ్చినటువంటి భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేరమేష్ బాబు, ఎండోమెంట్ క్లర్క్ సాయి ,అన్ని మౌలిక వసతులు భక్తులకు ఏర్పాటు చేయడం జరిగినది, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు స్వామివారి మొక్కుబడిగా దాతలు పంపిణీ చేశారు, విద్యుత్ త్రాగునీరు అన్నదాన ప్రసాద కార్యక్రమాల తదితర ఏర్పాలను దగ్గర ఉండి ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు,

# టిటిడి గోశాలలో గోవుల మృతి అంటూ వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం

అగ్రహం వ్యక్తం చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనం న్యూస్ :** పవిత్రమైన టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అగ్రహం వ్యక్తం. ప్రజలు వదంతులను నమ్మొద్దని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.గోశాలలో వంద గోవులు చనిపోయాయని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ప్రచారంలో వాస్తవం లేదని, మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .దేవతలతో సమానంగా కొలిచే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో చనిపోయిన ఆవుల ఫొటోతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని సూచించారు.టీటీడీలోసమూల ప్రక్షాళన జరగాలని, ఎన్నికల ముందు బాబు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే అనేక మార్పు లు చేశారని అన్నారు. తిరుమలతిరుపతిదేవస్థానం భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై ముఖ్య మంత్రి ఎప్పటి కప్పుడు సమీక్షచేస్తున్నారనిఅన్నారు. దర్శనాలు, వసతి, ఇతర సేవలపై భక్తుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారని ఈ సందర్భంగా పల్లె సింధూర రెడ్డి తెలిపారు.



# యానం "బీచ్ వాలీబాల్" టోర్నమెంట్‌లో అనంత జట్టు ఘనవిజయం

**అనంతపురం ఏప్రిల్ 13 మనం న్యూస్ ప్రతినిధి :** డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ యానామ్ బీచ్ వాలి బాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు విజయం సాధించింది. "ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో యానామ్ జిల్లా ఉప్పలగుప్పం మండలం సూరసేన యానాం లో రెండు రోజుల పాటు జరిగిన బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ లో" విజేతలకుఆదివారంఉదయం బహుమతి ప్రదానం చేశారు. టోర్నమెంట్ లో రాష్ట్రంలోని 13 జిల్లాల పాత్రికేయులజట్లు పాల్గొన్నాయి. శనివారం జరి



గిన లీగ్ మ్యాచ్లో వైజాగ్ జట్టుతో 10-20తో క్వార్టర్ ఫైనల్ లో నెల్లూరుతో 7-20 తో విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో పశ్చిమగోదావరి జిల్లా జట్టుతో అనంతపురం జిల్లా జట్టు తలపడగా 5-20తో అనంతపురం జిల్లా జట్టు ఘన విజయం సాధిం చింది. ఈ బీచ్ వాలీబాల్ క్రీడలో పాత్రికేయులు కేసాని రామకృష్ణ, నరసింహులు, శిరిగినేని కేశవ, మురళి, రాము, సాయి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అమ లాపురం ఎమ్మెల్యే ఆనందరావుమాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టిడిపిప్రభుత్వంపెద్దపీటవేస్తోందన్నారు. వృత్తిపరంగా నిత్యం ఒత్తిడిలో జీవించే జర్నలిస్టుల కోసం ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసి క్రీడా పోటీలను నిర్వహించడంఅభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే షీల్డ్ లు అందజేశారు.

# సంగమేశ్వర స్వామి దర్శించుకున్న రిటైర్డ్ హైకోర్టు జడ్జి

రిటైర్డ్ హైకోర్టు జడ్జి బండారుశ్యాం సుందర్

**కూడేరు ఏప్రిల్ 13 (మనంన్యూస్) :** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు యందు దక్షిణ భారతదేశంలోని మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి రిటైర్డ్ హైకోర్టు జడ్జి బండారు శ్యామసుందర్ ఆదివారం ప్రత్యేక పూజలు ఆయన పాల్గొన్నారు, ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా కూడేరు గ్రామ స్థానికులు జడ్జి శ్యాంసుందర్ బాల్య స్నేహితులు శ్రేయోభిలాషులు ఆయనను ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు, జడ్జి శ్యామసుందర్ సొంత గ్రామమైన కూడేరు కావడంతో ఆయన ప్రతి ఒక్కరిని ఆత్మీయతంగా పలకరించి నూతన రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రవీణ స్వామి, తెదేపా నాయకులు బాటా వెంకటేష్, కొత్తపల్లి బ్రహ్మయ్య, జయప్రకాష్ గౌడ్, మద్దినేని



శ్రీధర్‌నాయుడు,గొల్లవెంకటేష్‌యాదవ్,అంకేబీమా,ఎద్దుల సుధాకర్ నాయుడు, రామకృష్ణ, దళిత నాయకులు మనవుల రామాంజ నేయులు తదితరులు పాల్గొనగా రిటైర్డ్ జడ్జి వెంట ఏఎస్ఐ రామానాయుడు తమ సిబ్బంది ఉన్నారు. రిటైర్డ్ హైకోర్టు జడ్జిని కలిసిన కూడేరు ప్రజలు..కూడేరు గ్రామం, కూడేరు శ్రీ సంగమేశ్వర స్వామిరథోత్సవం సందర్భంగా కూడేరు గ్రామ నివాసి అయిన,రిటైర్డ్ హైకోర్టు జడ్జి శ్రీ బండారు శ్యాంసుందర్ శ్రీ బండారు సుబ్రహ్మణ్యం, విచ్చేసి చిన్ననాటి స్నేహితులను,గ్రామనివాసులను, ఆత్మీయంగా పలకరించి వారితో , రథోత్సవంలో సంతోషంగా పాల్గొన్నారు.

# ధర్మవరం మానస నృత్య కళా కేంద్రం వారికి అవార్డుల పంట




**ధర్మవరం ఏప్రిల్ 13 మనంన్యూస్ :** ధర్మవరం పట్టణంలోని ఎస్బిఐ కాలనీకిచెందినమానస నృత్య కళాకేంద్రం వారు ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో సిరి ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఆల్ ఇండియా డాన్స్ అండ్ మ్యూజిక్ 2025 కార్యక్రమంలో పాల్గొని అవార్డులను కైవసం చేసుకున్నారు.తదుపరి శిష్య బృందం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ. కృష్ణయ్య, దైవజ్ఞ శర్మల చేతుల మీదుగా నాట్య గురువు మానసకు కళా భూషణ అవార్డు, అయోధ్య రామ అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. తదుపరి శిష్య బృందానికి బాలగోపాలకృష్ణ అవార్డునిచ్చి, ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా నాట్య గురువు మానస మాట్లాడుతూసిరిఆర్ట్స్అకాడమీ వారు తమకు ఈ అవకాశం కల్పించారన్నారు. వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తాను నేర్చుకున్న నృత్యాన్ని పదిమందికి నేర్పించి, విస్తరింప చేయడమే తన లక్ష్యమన్నారు.తనకు లభించిన ఈ అవార్డులను కళాకారులకు, ధర్మవరం ప్రజలకు,తన తల్లిదండ్రులకు, గురువులకు అంకితం చేస్తున్నట్లు మానస ప్రకటించారు.

# సిఆర్పిల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**కూడేరు ఏప్రిల్ 13 మనంన్యూస్ :** సర్వ శిక్ష అభియాన్ సమగ్ర శిక్ష నందు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న క్లస్టర్ మొబైల్ టీచర్లు నూతన కార్యవర్గం ఆదివారం నాడు అనంతపురం జిల్లాలో జరిగినది. సంక్షేమ సంఘం 193/ 2014అధ్యక్షురాలుగాసంధ్యరాణి ,ఉపాధ్యక్షులుగా రాము, వెంకటేష్ నాయక్, జనరల్ సెక్రటరీగా బ్రహ్మయ్య, కోశాధికారిగా నరసింహ మూర్తి, మహిళా కార్యదర్శిలుగాబసమ్మ ,పుణ్యవతి సహాయ కార్యదర్శి, నాగభూషణం, ఓబులపతి గౌరవ సలహాదారులుగా ప్రభాకర్, రాష్ట్ర ప్రతినిధిగాకూడేరు వెంకట రమణ, ఈసీ నెంబర్లుగా పార్తన్న ,గంగప్ప శివప్రసాద్ మొదలైన వారిని ఎన్నుకోవడం జరిగింది, నూతన కార్యవర్గం ఉద్యోగం యొక్క సంక్షేమానికి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి నిరంతరమైన పోరాటాలు చేస్తుందని అన్నారు...



.జిల్లా అధ్యక్షులుగా సంధ్యారాణి



జనరల్ సెక్రెటరీగా బ్రహ్మయ్య

# ఇంటర్లో 983 మార్కులు సాధించి చదువుకు పేద ధనిక తేడా లేదని నిరూపించిన ఆర్.మేఘన



**అగళి, ఏప్రిల్ 13 మనంన్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ శనివారం వెలువరించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అగళి మండల పరిధిలోని కసాపురం గ్రామానికి చెందిన ఉప్పర కులం రాజన్న నాగరత్న దంపతుల కుమార్తె ఆర్. మేఘన, శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం కాలువ పల్లి దగ్గర గల విద్యానిధి జూనియర్ కళాశాలలో ఎంపీసీ చదువుతూ 983 మార్కులతో జిల్లా స్థాయిలో సత్తా చాటింది. ఈ సందర్భంగా విద్యార్థిని మేఘన మాట్లాడుతూ చదువుకు పేద ధనిక తేడా లేదని తల్లిదండ్రుల ఆదరాభిమానాలతో పాటు మనం ఇష్టపడి చదవాలని అప్పుడే అది సాధ్యమవుతుందని అన్నారు. భవిష్యత్తులో గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో చార్టెడ్ అకౌంటెంట్ చేయడమే తన లక్ష్యం అని వ్యవసాయ కూలి నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆణిముత్యం మేఘన అన్నారు.మేఘన ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ అగళి మండలంలోని స్నేహితులు బంధువులు మండల ప్రజలు అధ్యాపకులు అందరూ మేఘనను అభినందిస్తున్నారు

# మడకశిర బ్రాంచ్ బైపాస్ కాలువల తోనే సాగు తాగు నీరు సాధ్యం



– వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి

**మడకశిర,ఏప్రిల్ 13,మనంన్యూస్:** హంద్రీనీవా మడక శిర బ్రాంచ్ బైపాస్ కెనాల్ కాలువలు ద్వారానే మడక శిర,మడకశిర బ్రాంచ్, బైపాస్ కాలువలతోనే సాగు, తాగు నీరు సాధ్యమని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డితెలిపారు. హిందూపురం అంబేద్కర్ భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులు,విభజన హామీల అంశాలపై ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ హంద్రీ నీవా ప్రాజెక్టు ప్రస్తుత మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యాన్ని 1500 క్యూసెక్కులకు పెంచాలని, మడకశిర బైపాస్ కెనాల్ 1500 క్యూసిక్కుల సామర్థ్యంతో చేపట్టాలని అప్పుడే పెనుకొండ హిందూ పురం మడకశిర ప్రాంతాలకు సాగు, తాగునీరు అందుతాయన్నారు. అందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అయన కోరారు. ఎడారి ప్రాంతాలు అయినా ఈ ప్రాంతంలో నీళు నిలువ చేసుకోవడానికి రిజర్వా యర్లు సైతం లేవని ఉన్నది గొల్లపల్లి రిజర్వాయర్ మాత్ర మేనన్నారు.ఆ రిజర్వాయర్ ఈ ప్రాంత అవసరాలకు సరిపోదన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రతిపాదనలో ఉన్న రిజర్వాయర్లను వెంటనే చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆనందరంగారెడ్డి డిమాండ్ చేసారు. గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా నీటిని వాడుకుంటున్న కియా కార్ల పరిశ్రమ కార్పొరేట్ రెస్పాన్స్ నిధులను ఎక్కడెక్కడో ఖర్చు పెడుతున్నదని, ఆ పరిశ్రమ అదనంగా గొల్లపల్లి రిజర్వా యర్ సామర్థ్యం నికి సమానమైన నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి సిఎస్ ఆర్ నిధులతో చేపట్టాలని అందుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన హామీల విషయమై మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర విభజన సమయంలో లోక సభలో ఎలాంటి చర్చ లేకుండా ఆనాటి అధికార ప్రతి పక్షాలు ఏకమై తీర్మానాన్ని నెగ్గించుకున్న విషయం తెల్సిందేనన్నారు. ఆ సమయంలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి హామీలు లేవని తర్వాత రాజ్యసభలో ఈ తీర్మానంపై చర్చించినప్పుడు రాష్ట్ర అన్ని ప్రాంతాలకు సమగ్ర అభివృద్ధికి అనువైన హామీలు రాలేదని వాటిలో చాలావరకు విభజన చట్టంలో పొందు పరచలేదన్నారు, ఇచ్చిన హామీలలో ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల తరహా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీలను కూడా తూతూ మంత్రంగా ఆ శాస్త్రీయంగా జిల్లాకు 50 కోట్లతో సరిపెట్టుకున్నారన్నారు. రాయలసీమ నీటి ప్రాజెక్టులకు జరిగిన పోరాటంలో ఈ ప్రాంతంలోని లేపాక్షి నుండే స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర కు శ్రీకారం చుట్టిన విషయాన్ని అయన గుర్తు చేసారు.వై ఎస్ ఆర్ స్ఫూర్తితో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అయన కోరారు. హిందూపురం, పెనుకొండ ప్రాంతాలకు సాగు త్రాగు నీరు రావడానికి సాధ్యమవుతుందన్నారు. వైయస్సార్సీపి అధికార ప్రతినిధి, అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు ఆనంద్ రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ( 13/04/2025) హిందూపురం అంబేద్కర్ భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక సాగునీటి ప్రాజెక్టులు,విభజన హామీల అంశాలపై ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. హంద్రీ నీవా ప్రాజెక్టు ప్రస్తుత మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యాన్ని 1500 క్యూసెక్కులకు పెంచాలని, మడకశిర బైపాస్ కెనాల్ 1500 క్యూసిక్కుల సామర్థ్యంతో చేపట్టాలని అప్పుడే పెనుకొండ హిందూపురం మడకశిర ప్రాంతాలకు సాగు మరియు తాగునీరు అందుతాయని అందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఎడారి ప్రాంతాలు అయినా ఈ ప్రాంతంలో నీళ్లు నిలువ చేసుకోవడానికి రిజర్వాయర్లు సైతం లేవని ఉన్నది గొల్లపల్లి రిజర్వాయర్ మాత్రమేనని ఆ రిజర్వాయర్ ఈ ప్రాంత అవసరాలకు సరిపోదని ఈ ప్రాంతాల్లో ప్రతిపాదనలో ఉన్న రిజర్వాయర్లను వెంటనే చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆనందరంగారెడ్డి కోరారు. గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా నీటిని వాడుకుంటున్న కియా కార్ల పరిశ్రమ కార్పొరేట్ రెస్పాన్స్ నిధులను ఎక్కడెక్కడో ఖర్చు పెడుతున్నదని, ఆ పరిశ్రమ అదనంగా గొల్లపల్లి రిజర్వాయర్ సామర్థ్యం నికి సమానమైన నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టాలని అందుకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన హామీల విషయమై మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర విభజన సమయంలో లోక సభ లో ఎలాంటి చర్చ లేకుండా ఆనాటి అధికార ప్రతిపక్షాలు ఏకమై తీర్మానాన్ని నెగ్గించుకున్నారని ఆ సమయంలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి హామీలు లేవని తర్వాత రాజ్యసభ లో ఈ తీర్మానంపై చర్చించినప్పుడు రాష్ట్ర అన్ని ప్రాంతాలకు సమగ్ర అభివృద్ధికి అనువైన హామీలు రాలేదని వాటిలో చాలావరకు విభజన చట్టంలో పొందుపరచలేదని, ఇచ్చిన హామీలలో ఉన్న ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాల తరహా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీలను కూడా తూతూ మంత్రంగా ఆ శాస్త్రీయంగా జిల్లాకు 50 కోట్లతో సరిపెట్టుకున్నారని అన్నారు. రాయలసీమ నీటి ప్రాజెక్టులకు జరిగిన పోరాటంలో ఈ ప్రాంతం లోని లేపాక్షి నుండే స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర కు శ్రీకారం చుట్టిన విషయాన్ని అయన గుర్తు చేసారు.అదే స్ఫూర్తితో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆనంద రంగారెడ్డి తెలిపారు

## టీటీడీపై దుష్ప్రచారం చేస్తున్న భూమన కరుణాకరరెడ్డిపై క్రిమినల్ కేసుకు కాలవ డిమాండ్

**కణేకల్ ఏప్రిల్ 13 మనం న్యూస్ :** టిటిడి పవిత్రతను పనిగట్టుకుని దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్న వైకాపా నాయకుడు భూమన కరుణాకరరెడ్డిపై క్రిమినల్ కేస్ నమోదుచేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్లులో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలపై దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. అత్యంత పురాతనమైన హైందవ మతాన్ని ఆచరించేవారు ఆ దేవదేవుడు, కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆ



వెంకటేశ్వరస్వామిని అత్యంత భక్తి శ్రద్ధలతో, విశ్వాసంతో ఆరాదిస్తున్నారన్నారు. వారి మనో భావాలు, టిటిడి పవిత్రతను దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం హిందూమత విశ్వాసాలను కించపరచడ మేనన్నారు. ప్రతి ఒక్కరు తమ మతాన్ని ఏ విధంగా ప్రేమిస్తూ, ఇతరుల మతాలను ఏవిధంగా గౌరవిస్తారో తాను అలాగే చేస్తానన్నారు. అయితే వైకాపాకు చెందిన జగన్, కరుణాకర్ రెడ్డిలు అటూ, ఇటూ కానివారని తెలియచేసారు. ఇంట్లో క్రైస్తవ మతాన్ని అనుసరిస్తూ... బయట తాము హిందువుల మంటూ మభ్యపెట్టాడానికి ప్రయత్నిస్తూన్నారన్నారు. ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బాతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న కరుణాకరరెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి

– రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు



**పుట్టపర్తి ఏప్రిల్ 13 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈరోజు పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.







# నిండు నూరేళ్లు హాయిగా జీవించండి

నూతన వధూవరులను అస్వీర్వదించిన వాల్మీకి అధ్యక్షులు



**రాయదుర్గం ఏప్రిల్ 13 మనంన్యూస్ :** నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. ఆదివారం కర్ణాటక చెళ్ళికెర పట్టణం లోని వాల్మీకి కళ్యాణ మండపంలో నిర్వహించిన వివాహ వేడుకలకు ఆయన ఆ సేవా సమితి ఉప కార్యదర్శి నాగలాపురం నారాయణస్వామి, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప సభ్యులు, మిత్రులతో కలిసి పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అజయ్ టైలర్ రఘునాథ్, సరోజమ్మ దంపతుల ఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు లక్ష్మి, ఎన్ అభిషేక్ లను దీవించి వివాహ శు భాకాంక్షలు చెప్పారు. ఆయన ముందుగా నూతన దంపతులకు వివాహ శు భాకాంక్షలు తెలిపి మూడుముళ్లతో ఒక్కటైన మీ వివాహ బంధం రాబోవు తరాలకు ఆదర్శం కావాలని ఆయన వధూవరులకు తెలిపారు. మీ ఈ నూతన జీవన ప్రయాణంలో ఎలాంటి మనస్పర్ధలు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా జీవించాలని ఆయన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, కొడగల్ రుద్ర, బోయ హనుమంతరాయుడు, సభ్యులు ఆర్మీ విశ్రాంతి వాల్మీకి జోగప్ప, పూజారి తిప్పయ్య, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, మాజీ కౌన్సిలర్పై తోట సిద్ధప్ప, మేస్త్రి మారెన్న,సోమనాథ,రవి,సిద్దలింగ,రుద్ర,నాగేంద్ర,మిత్రులు న్యాయవా దులు లోకానంద,సూర్యజాన్సన్,రఘునాయక్,మిత్రుడుకంసాలి విజిపాల్గొన్నారు.

## వైసీపీ అభిమాన కుటుంబానికి నాయకుల ఆర్థిక సహాయం

**చిలమత్తూరు, ఏప్రిల్ 13, మనం న్యూస్:** మండలపరిధిలోని చాగలేరు పంచాయితీ శ్యాన గానపల్లికిచెందిన వడ్డి అంజినప్ప అనారోగ్యంతో వారం క్రితం మరణించారు. ఆ కుటుంబంనాకి దశదిశ ఖర్మ ఖర్చుల కోసం నాయకులు 12,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఆర్థిక సహాయం చేసిన వారిలో కొడికొండ చెక్ పోస్ట్ సుధాకర్ శెట్టి, వై.లక్ష్మీపతి రెడ్డి, ఆర్.శ్రీనివాసరెడ్డి, యు.చౌడిరెడ్డి, సిపిఎం వెంకటేష్, మోతుపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కే. జగదీష్ రెడ్డి, సి. క్రాంతి, సి నరసింహప్ప, బి. గోవింద కే.అశోక్ రెడ్డి ఉన్నారు.



# స్థిమితం లేని పాఠశాల విద్యా విధానంలో మార్పు రావాలి




## – ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 13, మనంన్యూస్** : స్థిమితం లేని పాఠశాల విద్యా విధానంలో మార్పు రావాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు కాబోతున్న విద్యా విధానంలో ఉపాధ్యాయులకు అన్యాయం జరిగే విధంగా అధికారులు తీసుకొనే నిర్ణయాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. ఒక రోజు జరిగే వెబ్ ఎక్స్ సమావేశంలో జీఓ 117ను రద్దు చేస్తామని చెప్పటం, ప్రతి పంచాయతీకి ఒక మోడల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని చెప్పటం, తిరిగి మరొక రోజు జరిగిన వెబ్ ఎక్స్ సమావేశంలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న కారణంగా ప్రతి పంచాయతీకి మోడల్ పాఠశాల ఏర్పాటు చేయడం లేదని, ఆ గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో ఇది వరకే ఉన్న 3,4,5 తరగతులతో పాటు 1,2 తరగతులను కూడా కలిపి 1 నుండి 10వ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని చెప్పటం చాలా అన్యాయం, దుర్మార్గం. జీఓ 117ను రద్దు చేస్తామని చెప్పటం తిరిగి రద్దు చేయకుండా 1 నుంచి 10 తరగతుల వరకు ఒకే ప్రాంగనములో ఉంచడం అనే ది కొత్త కొత్త విధానాలతో ఉపాధ్యాయుల మీద ఒత్తిడి పెంచడమే తప్ప వేరే విషయం కాదు.ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి జీఓ 117ను రద్దు చేసి విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి పంచాయతీకి ఒక మోడల్ పాఠశాల ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వం బడులు ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలు అందుబాటులో ఉంచి బలోపేతం చేయాలని కోరడమైనది.

అలాగే అన్ని మేనేజ్ మెంట్ లలో నెల నెలా పదోన్నతులు కల్పించాలని కోరారు. డీఈఓ పూల్‌లో ఉన్న తెలుగు, హిందీ ఎల్‌పీటీలకు తక్షణమే పదోన్నతులుకల్పించాలనికోరారు.వారికిపదోన్నతులు ఇచ్చి ఇంకా మిగిలిన పోస్టులకు అర్హత ఉన్న ఎస్‌జీటీలకు తెలుగు, హిందీ పోస్టులకు తక్షణమే పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడ మైనది. అలాగే మే నెలలో జరిగే బదిలీల్లో వాస్తవంగా చట్టపరంగా విడిపోయిన ఒంటరి మహిళలకు మానవతా దృక్పథంతో తగిన ఆధారాలు ఉన్న సందర్భంలో ప్రాధాన్యతా కేటగిరీలో చేర్చాలని కోరడ మైనది. అంతే కాకుండా అనంతపురము జిల్లాలో కోర్టు కేసులతో పెండిరగ్ లో ఉన్న కారణంగా ఆగి పోయిన ఇంగ్లీషు పదోన్నతులు కేసు కొట్టి వేసిన సందర్భంగా తక్షణ మే ఇంగ్లీషు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వం మీద రాష్ట్ర సంఘం ఒత్తిడి పెంచాలని కోరడమైనది. ముఖ్యంగా ఆర్థిక పరమైన అంశాలు పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేయాలని. తక్షణమే 30శాతం ఐఆర్ ప్రకటించాలని ఆర్జిత సెలవుల నగదు బకాయిలు మూడు సంవత్సరాలుగా పెండిరగ్‌లో ఉన్న కారణంగా వాటిని విడుదల చేసేందుకు కృషి చేయాలని కోరడమైనది. ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యుయేషన్ డబ్బులు, గతంలో సప్లిమెంటరీ వాల్యుయేషన్ డబ్బులు తక్షణమే విడుదల కు రాష్ట్ర సంఘం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి విడుదల కు కృషి చేయాలని జిల్లా శాఖ పక్షాన కోరారు. ఎస్‌జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేయడమైనది. ఉమ్మడి సర్వీస్ రూల్స్ అబలుకు కృషి చేసి అర్హత కలిగిన పాఠశాల సహాయకులకు జూనియర్ కళాశాల లెక్చరర్స్‌గా పదోన్నతులు కల్పించాలని మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లుగా పదోన్నతులు కల్పించాలని, కెజిబివి, సమగ్ర శిక్ష స్టాఫ్‌కు ఎంటీఎస్‌ను అమలు చేయాలని కోరడమైనది. ఎంటీఎస్ 98,2003 ఉపాధ్యాయులకు62 సంవత్సరాలు పదవీ విరమణ వయస్సు పెంచాలని కోరడమైనది. ఇంకనూరాష్ట్రములోఉపాధ్యాయులు,ఉద్యోగులుఎదుర్కొంటున్నఅనేక అంశాలు రాష్ట్ర సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలని అనంత పురం జిల్లా శాఖ పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తేజ హవా..

– 991 స్టేట్ ఫస్ట్ మార్క్ కైవసం– జూనియర్ ఎంపీసీ, బైపిసిలో ప్రభంజనం సృష్టించిన తేజ విద్యార్థులు..

– విద్యార్థులను అధ్యాపకులను అభినందించిన విద్యాసంస్థల అధినేత తేజేశ్వర్ రెడ్డి




**అనంతపురం, ఏప్రిల్ 13 మనంన్యూస్** : తాజాగా విడుదలైన 2025 జూనియర్ సీనియర్ ఇంటర్ ఫలితాల్లో తేజ విద్యా సంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ హవా కొనసాగించారు. సీనియర్ ఇంటర్ లో 991 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్క్ కైవసం చేసుకోవడంతోపాటు 987, 986, 984, 983, 982 మార్కులు సాధించారు అలాగే జూనియర్ ఎంపీసీ లో 465, 465, 464,464, 463,463,462,462,462,46 2,462, 462, 461,461,460,460, 460 మా ర్కులు సాధించారు. అలాగే జూనియర్ బైపీసీ లో435, 430,430,429,427,426, 423, 422,421, 420 లాంటి స్టేట్ టాప్ మార్కులతో మొదటి 10 లోపు 27 మంది విద్యా ర్థులు నిలిచి రాష్ట్ర స్థాయి లో నెంబర్ 1 స్థానంలో నిలిచింది తేజ జూనియర్ కళాశాల. ఆదివారం అత్యద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులు ర్యాలీగా కళాశా లకు చేరుకొని బాణాసంచాక కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తేజ జూనియర్ కాలేజ్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగి, వందల బ్రాంచీలలో వేలాదిమంది విద్యా ర్థులతో లక్షల ఫీజులు కట్టించుకుని సాధించలేనిది సాధారణ విద్యా ర్థులతో స్థాపించిన మొదటి రెండవ సంవత్సరంలో ఒకే బ్రాంచ్ ఒకే చోట నుంచి అత్యద్భుత ఫలితాలు సాధించిన తేజ జూనియర్ కళాశాలచరిత్రతిరగరాసిందన్నారు. అంతేకాకుండా జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో సైతం ఆల్ ఇండియా 525 ర్యాంక్ సాధించి రికార్డు బద్దలు కొట్టింది.తేజవిద్యాసంస్థలఅధినేత డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో 560కి పైగా మార్కులు సాధించిన వారికి జేఈఈ మెయిన్స్, అడ్వాన్సుడ్,నీట్,ఎంసెట్, సి ఎ– సిపిటి కోర్సులకు ఫ్రీ కోచింగ్ ఇస్తామని తెలిపారు. రాంనగర్ 80 ఫీట్ రోడ్ లోని డేస్ కాలర్ క్యాంపస్, సిఆర్ఐటి కాలేజ్‌పక్కనమల్లారి రోడ్డు లోని రెసిడెన్షియల్ క్యాంపస్‌మరిన్నివివరాలకు9966334236, 9121334236సంప్రదించాలని తేజేశ్వర్ రెడ్డి కోరారు.




# కొనసాగుతున్న ముస్లిం మైనారిటీల రిలే నిరాహార దీక్షలు



**ధర్మవరం ఏప్రిల్ 13 మనంన్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయదలచినకొత్తవక్ఫసవరణచట్టం2024కుఅభ్యంతరంతెలుపుతూ ఆదివారం ధర్మవరం జామియా మస్జిద్ అధ్యక్షతన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ఆదేశాలమేరకుధర్మవరంలోనిముస్లింమైనారిటీలుకలసి స్థానిక తహసీల్దార్ కార్యాలయంవద్దరిలేనిరాహారదీక్షలుచేశారు.ఫిరదోస్‌మసీద్ కమిటి ఆధ్వరంలో జరిగిన ఈ నిరాహార దీక్షను ఈనెల 20 వరకు నిర్వహించ బడు నన్నారు. వక్ఫ్‌కొత్తసవరణ చట్టం వెనక్కి తీసుకునేంతవరకు పలు నిరసన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఇందుకు పలు సంఘాల వారు సంఘీబావం తెలిపారు.

# సామాజిక మాధ్యమాల్లో పార్టీలు, కులాల మధ్య రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు..

## ధర్మవరం డిఎస్పీ హేమంత్ కుమార్



**ధర్మవరం ఏప్రిల్ 13 మనంన్యూస్ :** సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్ బుక్,ఇన్‌స్టాగ్రామ్,టెలిగ్రామ్, యూట్యూబ్, ట్విట్టర్ తదితర సోషల్ మీడియా లో ఇతరులను కించపరిచేలా అనుచిత, అనైతిక, అవమానకర రీతిలో పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మవరం డి.ఎస్.పి. హేమంత్ కుమార్ హెచ్చరించారు. రాజకీయం గాను...కులాలమధ్య విద్వేషాలు సృష్టించే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు, అవాస్తవాలు ప్రచారం చేస్తూ, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి. హెచ్చరించారు.నిజానిజాలు తెలుసుకోకుండా వివాదాస్పద విషయాలు,తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టడం,షేర్ చేయడం, అనుచిత, అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించడం, సహకరించటం వంటివి కూడా చట్టరీత్య నేరమన్నారు.. ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిపై అనుక్షణం పోలీసు నిఘా ఉంచామన్నారు. ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే గుర్తించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# ప్రజా సమస్య పరిష్కార వేదిక రద్దు

**నంబులపూలకుంట ఏప్రిల్ 13 మనంన్యూస్** :మండల కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రతి సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేదిక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరుగుతుంది కానీ ఈనెల 14వ తేదీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సమస్య పరిష్కార వేదిక జిల్లా ఉన్నతాధికార ఆదేశాల ప్రకారం నిర్వహించబడదని ఎమ్మార్వో దేవేంద్ర నాయక్ తెలిపారు మండల కేంద్రపరిధిప్రజలు ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని గమనించాలని అర్జీలతో రావద్దని మండల ప్రజలకు సూచించారు తర్వాత వచ్చే సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక యధావిధిగా జరుగుతుందని తెలపడం జరిగింది

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా పోలీసుల వాహనాల తనిఖీలు



**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 13 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగావాహనాలతనిఖీలుచేపట్టారు. వాహనాలు తనిఖీలు నిర్వహించడంతో పాటుప్రజలకురోడ్డుభద్రత,ట్రాఫిక్‌నిబంధనలపైఅవగాహన చేశారు. ముఖ్యంగా... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని... ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని... తదితర రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

